ఆస్కార్ బరిలో
లాపతా లేడీస్
భారత్ నుంచి నామినేట్
> 11

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 24.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 110 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

మంగళవారం, సూర్యోదయం: 6-05, సూర్యాస్తమయం: 6-10. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి పగలు 12-39 వరకు. నక్షత్రం: మృగశిర రాత్రి 9-54 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 3-08 నుంచి సాయంత్రం 4-39 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-19 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 10-56 నుంచి రాత్రి 11-44 వరకు. అమృతకాలం: పగలు 1-10 నుంచి పగలు 2-46 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారంలో కాంగ్రెస్ మూకల రాళ్లదాడిలో ధ్వంసమైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటి ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి హరీశ్, బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు.

ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై
కాంగ్రెస్ మూకల దాడి

- వినాయక నిమజ్జనం ముసుగులో అర్ధరాత్రి అరాచకం
- ఎమ్మెల్యే ఇంటి గేటు తోసుకుని వచ్చి మరీ వీరంగం
- ఇంటి పైకి రాళ్లు, ఇటుకలతో మూకుమ్మడి దాడి
- అడ్డుకున్న యువకుడిపై దౌర్జన్యం.. తీవ్ర గాయాలు
- కళ్లెదుటే దాడి జరిగినా వేగంగా స్పందించని పోలీస్

ఏపీని చూసి పోలీసులు మేల్కొనాలి

- ప్రభుత్వం మారాక అక్కడ పోలీసు అధికారుల గతి ఏమైందో చూస్తున్నారుగా! చట్టాన్ని అతిక్రమిస్తే అంతే!
- పోలీసులను తీవ్రంగా హెచ్చరించిన హరీశ్‌రావు
- కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంతోనే దాడులు
- దాడి చేసినవారిని తక్షణం అరెస్ట్ చేయాలి: హరీశ్

> 2

దాడులతో మా మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేరు: కేటీఆర్

గాంధీ దవాఖానకు బయల్దేరిన మాజీ మంత్రి రాజయ్యను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

నిజ నిర్ధారణపై నిర్బంధం

- గాంధీ ఘటనపై వాస్తవాలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ కమిటీ సభ్యుల అరెస్ట్
- ఉదయం నుంచే దవాఖాన అష్టదిగ్బంధం
- జనగామలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి హౌస్‌అరెస్ట్
- కమిటీపై సర్కార్‌కు వణుకెందుకు?: కేటీఆర్
- వాస్తవాలు వెలుగుచూస్తాయనే అరెస్ట్: హరీశ్

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ), సిటీబ్యూరో/బన్సీలాల్‌పేట: ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సౌకర్యాలపై బీఆర్ఎస్ నియమించిన నిజ నిర్ధారణ కమిటీ సోమవారం గాంధీ దవాఖాన పర్యటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కమిటీకి నేతృత్వం వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను పోలీసులు > 3వ పేజీలో

డామిట్.. కథ అడ్డం తిరిగింది!

ఫార్మా సిటీ మేడిపల్లిలోనే

హైకోర్టుకు స్పష్టంచేసిన రాష్ట్ర ప్రభుత్వం

- ఆ దిశగా భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్నది
- పరిహారం చెల్లింపుపై చర్చలు జరుగుతున్నాయి
- పిటిషన్‌దారులైన రైతులకు రైతుబంధు ఇస్తాం
- పథకాలను వారికీ వర్తింపజేస్తం: ప్రభుత్వం
- నెల రోజుల్లో రైతుల దరఖాస్తులు పరిష్కరించాలి
- హైకోర్టు ధర్మాసనం ఆదేశం.. విచారణ వాయిదా

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మేడిపల్లి గ్రామంలోనే గ్రీన్ ఫార్మా సిటీ ఏర్పాటుకు తాము కట్టుబడి ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలియజేసింది. భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్నదని పేర్కొన్నది. రైతులతో ఘర్షణ వైఖరి ఉండదని, వారి సంక్షేమం కోసమే పనిచేస్తున్నామని స్పష్టం చేసింది. ఫార్మా సిటీ ఏర్పాటు కోసం జారీచేసిన భూసేకరణ అవార్డు నోటిఫికేషన్‌ను గతంలో సింగిల్ జడ్జి రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ అప్పీల్ దాఖలు చేసినట్టు తెలిపింది. అయినప్పటికీ పిటిషనర్లయిన రైతులకు రైతుబంధు, పంట రుణాలు, ఇతర పథకాలను వర్తింపజేస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఇచ్చిన హామీని హైకోర్టు రికార్డుల్లో నమోదు చేసింది. రైతుబంధు కోసం వారంలోగా దరఖాస్తు చేసుకోవాలని రైతులకు సూచించింది. రైతులు పంటరుణాలు, రైతుబంధు వంటి > 11వ పేజీలో

అధికారంలోకి రాగానే ఫార్మా సిటీని రద్దు చేస్తాం. సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇస్తాం - మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ

ఫార్మాసిటీని రద్దు చేస్తున్నాం, అక్కడ మెగా టౌన్ షిప్‌ను నిర్మిస్తాం - డిసెంబర్ 13న అధికారులతో సమీక్ష, మీడియా చిట్‌చాట్‌లో సీఎం

ఫార్మాసిటీ దగ్గర అందుబాటులో ఉన్న 25వేల ఎకరాలను నూతన సిటీగా నిర్మిస్తున్నాం. అందులో యూనివర్సిటీలు, హెల్త్ టూరిజం డెవలప్‌మెంట్, ఈవీ బ్యాటరీలు, స్పోర్ట్స్ విలేజ్, ఐటీ, నాట్ పొల్యూటెడ్ ఫార్మాను డిజైన్ చేస్తున్నాం. - ఫిబ్రవరి 18న క్రెడాయ్ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

ఫార్మాసిటీకి బదులు ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా కస్టర్లు ఏర్పాటు చేస్తాం - జనవరి 1న మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి

ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు మధ్య ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం - జూలై 5న ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఫార్మాసిటీని అక్కడే కొనసాగిస్తాం - సోమవారం హైకోర్టుకు తేల్చి చెప్పిన ప్రభుత్వం

ఫార్మా రద్దు బూమరాంగ్!



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వారంలోనే ఫార్మాసిటీని రద్దు చేస్తున్నట్టు సీఎం ప్రకటన ఫోర్త్‌సిటీ పేరుతో 'రియల్ బూమ్'కు ప్రయత్నం స్కిల్, స్పోర్ట్స్ వర్సిటీలకు భూముల కేటాయింపు మెట్రో, విశాలమైన రోడ్ల పేరిట భారీ హడావుడి ఓఆర్ఆర్ చుట్టూ ఫార్మా విలేజీల పేరుతో డ్రామా ఫార్మా క్లస్టర్లకు వేల ఎకరాల సేకరణ ప్రారంభం భూములు తీసుకోవద్దని 'క్లస్టర్' బాధితుల పోరు తీసుకున్నవి వెనక్కివ్వాలంటున్న ఫార్మా రైతులు ఫార్మాసిటీ ఉంటుందని కోర్టుకు తెలిపిన ప్రభుత్వం కోర్టు కేసుతో కాంగ్రెస్ 'ఫ్యూచర్' ఆశలు గల్లంతు?

ఫోర్త్ సిటీ.. 'ఫ్యూచర్' ట్రేడింగ్?

ప్రత్యేక కథనం- 6

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): 'ఫ్యూచర్ సిటీ' పేరుతో తమ భవిష్యత్తుకు ఢోకా లేకుండా చేసుకోవాలనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల ప్లాన్ విఫలమైంది. ఫార్మాసిటీని రద్దు చేసి.. ఫ్యూచర్ సిటీ పేరుతో దాన్ని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చి, చుట్టుపక్కల ఉన్న తమ భూముల విలువలు అడ్డగోలుగా పెంచి, లబ్ధి పొందాలనుకుంటే.. మొత్తానికే కథ అడ్డం తిరిగింది. రైతుల పోరాటంతో > 11వ పేజీలో

ఈ భూమాయకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి **91827 77711**

- **ఈ సర్కారుకు ఓ దండం.. మమ్మల్ని కాపాడు కేసీఆర్!**

'మా బతుకును నాశనం చేస్తున్నరు. కేసీఆర్ సారూ.. ఈ అన్యాయాన్ని చూడు. మమ్మల్ని మీరే కాపాడాలి' అంటూ తల్లీ కొడుకు వేడుకుంటున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో అందరినీ కదలించింది. కాప్రా మున్సిపాలిటీలో సోమవారం అధికారులు పలు నిర్మాణాలను, దుకాణాలను కూల్చేశారు. తమ చెప్పుల దుకాణాన్ని కూల్చవద్దంటూ ఓ తల్లీకొడుకు అధికారుల కాళ్లావేళ్లా పడ్డారు.

బ్రదర్ భద్రం.. బడుగులు ఛిద్రం

హైడ్రా ద్వంద్వ వైఖరి మరోమారు బట్టబయలు
పేదోడి ఇంటిపైకి శరవేగంగా హైడ్రా బుల్డోజర్లు
దుర్గం చెరువు ఆక్రమణలపై మీనమేషాలు
నోటీసులిచ్చిన విషయమే మరిచిన అధికారులు
రేవంత్ సోదరుడి ఇల్లు ఉండటమే కారణం

హైకోర్టు స్టేతో ఊపిరి పీల్చుకున్న అమర్ సొసైటీ

హైదరాబాద్ సిటీబ్యూరో, సెప్టెంబర్ 23(నమస్తే తెలంగాణ): ఆక్రమణలపై పాదరసంలా కదిలే హైడ్రా పేదలపైనే ప్రతాపం చూపుతున్నదని మరోసారి నిరూపితమైంది. బడాబాబుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని తేటతెల్లమైంది. మరీ ముఖ్యంగా సర్కారు అండదండలు ఉండే పెద్దల నిర్మాణాల విషయంలో మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నది. పేదల నిర్మాణాలకు ఇలా నోటీసులిచ్చి అలా కూల్చేస్తున్న హైడ్రా.. కావాల్సిన వాళ్లకు మాత్రం కావాల్సినంత సమయం ఇస్తున్నది. వారు తీరిగ్గా కోర్టును ఆశ్రయించి స్టే తెచ్చుకునే వరకు తీరుబడిగా ఎదురుచూస్తున్నది. దుర్గం చెరువు పరీవాహక ప్రాంతంలో పదుల ఎకరాల్లో విస్తరించిన అమర్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీ విషయంలో హైడ్రా > 5వ పేజీలో

ఇప్పుడు ఎవరు చేసేదేంది?

రికార్డులు మారినయ్.. భూమి వచ్చింది ప్రభుత్వ ముఖ్యనేత బంధువు ధీమా

మంఖాల్ భూములపై మరో ట్విస్ట్

అదనపు భూములకు డబ్బు చెల్లించాలని రైతుల డిమాండ్

> 5

మంకీపాక్స్ క్లేడ్-1బీ తొలి కేసు > 7

కేరళలో వెలుగులోకి వేరియంట్ ప్రాణాంతకమన్న డబ్ల్యూహెచ్‌వో

మూడ్రోజులు > 2 భారీ వర్షాలు

బంగాళాఖాతంలో అల్పపీడనం పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

అబూజ్‌మడ్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు మావోయిస్టులు మృతి కొనసాగుతున్న గాలింపు > 7

విజయ పాల సేకరణ ధర తగ్గింపు?

ప్రభుత్వం పాల బిల్లులు చెల్లించకపోవడంపై కామారెడ్డి జిల్లా తాడ్వాయిలో రోడ్లపై పాలు పారబోసి నిరసన తెల్పుతున్న రైతులు

- లీటర్‌పై 5 తగ్గించే యోచనలో ప్రభుత్వం
- పాడి రైతుల వద్ద చైర్మన్ అమిత్ ప్రతిపాదన
- ప్రభుత్వ సమీక్షలోనూ ధర తగ్గింపుపై చర్చ
- ప్రైవేట్ డెయిరీల తరహాలో చెల్లించే ఆలోచన
- భారం తగ్గాలంటే.. ధరలు దించాల్సిందేనట
- రైతు కోసం సేకరణ ధర పెంచిన బీఆర్ఎస్
- నష్టాల పేరిట తగ్గిస్తున్న కాంగ్రెస్ సర్కారు > 6

150 కోట్లకు 50 కోట్లే!

పాడి రైతులకు పెండింగ్ బిల్లుల విడుదల > 6
నేడు ఖాతాలో వేస్తామని ప్రభుత్వం ప్రకటన
26న పాడి రైతుల ధర్నా నేపథ్యంలో నిర్ణయం

స్పీకర్‌కు హైకోర్టు నోటీసు

- **10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకూ తాఖీదులు**
- **కౌంటర్లు దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశం**
- **ఫిరాయింపుదార్లకు జీతభత్యాలు నిలిపివేయాలి**
- **ఆ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి అనుమతించకూడదు**
- **ఓటింగ్‌లో పాల్గొనకుండా అనర్హులను చేయాలి**
- **ప్రజాప్రయోజన వ్యాజ్యంలో కేపీ పాల్ విజ్ఞప్తి**

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై గెలుపొంది అధికార కాంగ్రెస్ పార్టీ పంచన చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంలో హైకోర్టు రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు నోటీసులు జారీచేసింది. సాధారణంగా స్పీకర్‌కు కోర్టులు నోటీసులు జారీ చేయవు. స్పీకర్ కార్యాలయానికో, స్పీకర్ కార్యదర్శికో నోటీసులు జారీ చేసి సంబంధిత కేసులపై విచారణ చేపడతాయి. అయితే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించడాన్ని సవాలు చేసిన కేసులో తొలి ప్రతివాదిగా ఉన్న శాసనసభాధిపతి (స్పీకర్)కి నోటీసులు ఇవ్వడం గమనార్హం. ఆ తర్వాత ఇతర ప్రతివాదులైన రాష్ట్ర శాసనసభ కార్యదర్శి, పదో షెడ్యూల్ మేరకు స్పీకర్ సారథ్యం వహించే ట్రిబ్యునల్, కేంద్ర ఎన్నికల సంఘం, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, బీ కృష్ణ మోహన్‌రెడ్డి, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాశ్‌గౌడ్, ఎం సంజయ్‌కుమార్, జీ మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీకి నోటీసులు జారీ అయ్యాయి. పూర్తి > 6వ పేజీలో

లెబనాన్‌పై ఇజ్రాయెల్ ఎయిర్ స్ట్రైక్

దాడుల్లో 274 మంది మృతి > 7

300 లక్ష్యాలపై దాడులు.. 1,000 మందికి గాయాలు

చైల్డ్‌పోర్న్ చూసినా నేరమే!

- వీడియోలు డౌన్‌లోడ్, స్టోర్ చేసుకోవడం పోక్సో చట్టం కింద నేరపూరిత చర్యలే > 7
- దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక తీర్పు
- పిల్లల అశ్లీల చిత్రాలు చూడటం నేరం కాదని మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పు కొట్టివేత
- హైకోర్టు తీర్పు ఘోర తప్పిదమని వ్యాఖ్య

బద్లాపూర్ రేపిస్ట్ ఎన్‌కౌంటర్

ఇద్దరు చిన్నారులపై లైంగిక దాడికి పాల్పడిన అక్షయ్ షిండే పోలీసు కాల్పుల్లో హతం

కస్టడీ నుంచి పారిపోయేందుకు యత్నించగా కాల్పులు జరిపామన్న పోలీసులు

> 2